ప్రజాశక్తి
ఆదివారం 18 ఫిబ్రవరి 2024
5
కర్నూలు




బిజెపిని, దానికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలి

- రాజ్యాంగాన్ని రక్షించుకుందాం - ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం సదస్సు తీర్మానం
- లౌకికతత్వాన్ని కాపాడాలి : వక్తలు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్/క్రైం

బిజెపిని, దానికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలని రాజ్యాంగాన్ని రక్షించుకుందాం - ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఐలు రాష్ట్ర అధ్యక్షులు కె.విజయ కుమార్ అధ్యక్షతన శనివారం కర్నూలు లలిత కళాసమితిలో సదస్సు నిర్వహించారు. సదస్సులో తీర్మానాన్ని రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య ప్రవేశపెట్టారు. సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి గోపాలగౌడ మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం ప్రమాదకరమైన పరిస్థితి నెలకొందన్నారు. 77 సంవత్సరాల స్వాతంత్ర దేశంలో పేదలు పేదలుగానే ఉన్నారని, కార్మికులకు సరైన వేతనం దక్కడం లేదని, యువతకు ఉద్యోగాలు లేవని తెలిపారు. పదేళ్లుగా బిజెపి సర్కారు ప్రజలతో ఆడుకుంటోందన్నారు. రాజ్యాంగాన్ని విస్మరించి పాలన సాగిస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ దేశంలో స్వామినాథన్‌కు భారతరత్న ఇచ్చారు కానీ ఆయన సిఫార్సులను అమలు చేయడం లేదన్నారు. రాజ్యాంగ విశ్లేషకులు ఫైజల్ ఖాన్ మాట్లాడుతూ అందరితో కలిసి నడుస్తున్నామని మోడీ చెబుతున్నారు కానీ అందరినీ విడదీస్తున్నారన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ బిజెపిని, దాని మిత్ర పక్షాలను ఓడించాల్సిన బాధ్యత ఎపి ప్రజలపై ఎక్కువ ఉందన్నారు. ఏపీలో ఒక్క సీటు కూడా బిజెపికి లేకున్నా రాష్ట్రపతి ఎన్నికల్లో వందశాతం ఓట్లు బిజెపికి పడ్డాయన్నారు. వైసిపి, టిడిపి, జనసేన ఎవరున్నా బిజెపి ఉన్నట్లేనని అన్నారు. మూడు పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరిని లొంగదీసుకునే పద్దతిలో బిజెపి వ్యవహరిస్తోందన్నారు. బిజెపి మత విద్వేషాలను ఓడించేలా ఆంధ్ర ప్రజలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర అభి వృద్ధికి పాటు పడే పార్టీలన్నీ కలిసి బిజెపికి ప్రత్యామ్నయంగా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఇంతటి ప్రమాదకర పరిస్థితులు ఎప్పుడూ లేవన్నారు. మోడీ చెప్పిన ఒక్క హామీ అయినా అమలు చేశారా అని ప్రశ్నించారు. మోడీ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. చివరికి న్యాయ వ్యవస్థను కూడా కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర రావు మాట్లాడుతూ రైతుల్లో మార్పు రావాలని, పోరాటాలతో ముందుకు వెళ్లాలని తెలిపారు. చట్టబద్ద కనీస మద్దతు ధర నిర్ణయం జరిగితే రైతులందరికీ ఉపయోగపడుతుందన్నారు. బడా బాబులకు రాయితీలు ఇస్తున్నారని, రైతులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దేశానికి సేవ చేస్తున్న రైతులకు న్యాయం చేయాలన్న ఇంకిత జ్ఞానం లేకుండా బిజెపి వ్యవహరిస్తోందన్నారు. విభజన హామీల సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంపై పోరాడే శక్తిమనకు లేదా బిజెపి చెప్పినట్లే ఉండాలా అని ప్రశ్నించారు. బిజెపి వ్యవస్థలన్నీ చేతిలోకి తీసుకున్నారన్నారు. దుర్మార్గంగా దేశాన్ని కార్పొరేట్లకు బానిసలుగా చేయడానికి చూస్తున్నారన్నారు. మోడీని అదానీ, అంబానీ వెనకుండి నడిపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి రక్షణ లేకుండా పోతుందన్నారు. రాజ్యాంగం అనే భవనాన్ని కూల్చే యత్నం బిజెపి చేస్తుంది అన్నారు. అదే జరిగితే కోట్ల భారతీయ జనానికి మరణ శాసనమే అన్నారు. జై భారత్ పార్టీ అధ్యక్షులు జేడి.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజ్యాంగానికి తూట్లు పొడిచారన్నారు. దేశంలో పార్టీలలో వ్యక్తి పూజ వల్ల ప్రజాస్వామ్యం ఖూనీ అయిందన్నారు. ఎపిలో ఎవరు గెలిచినా బిజెపికి మద్దతు ఇస్తారన్నారు. ఓటర్లను చైతన్యవంతంగా చేయాలని, అప్పుడే ప్రజాస్వామ్యంలో మార్పు తేగలమని అన్నారు. మూడో ఫ్రంట్ తోనే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయమని తెలిపారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కో కన్వీనర్ విజయరావు, ఎస్సీ, ఎస్టీ లాయర్స్ ఫోరం అధ్యక్షులు జయరాజ్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బాబురావు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ప్రశాంత్ భూషణ్. వేదికపై గోపాల గౌడ, చలసాని శ్రీనివాసరావు ఫైజల్ ఖాన్, ఎం.ఎ.గఫూర్,


సదస్సులో మాట్లాడుతున్న ఫైజల్ ఖాన్


సదస్సుకు హాజరైన ప్రజలు


మాట్లాడుతున్న వడ్డే శోభానాద్రీశ్వర రావు


మాట్లాడుతున్న మాజీ జెడి లక్ష్మీనారాయణ


మాట్లాడుతున్న ఎం.ఎ.గఫూర్


మాట్లాడుతున్న రామకృష్ణ


మాట్లాడుతున్న తులసీరెడ్డి


జెవివి సైన్స్ కళాజాతాలో మాట్లాడుతున్న డాక్టర్ భరత్

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

- ప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్
- కర్నూలులో జెవివి సైన్స్ జాతా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని ప్రముఖ ఎండ్రోక్రైనాలజిస్ట్ వైద్యులు డాక్టర్ భరత్ తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సైన్స్ జాతా శనివారం కర్నూలు నగరంలో పర్యటించింది. ఈ సందర్భంగా నగరంలోని దామోదరం సంజీవయ్య మున్సిపల్ స్మారక పాఠశాలలో సైన్స్ జాతా ఆధ్వర్యంలో విద్యార్థులకు పాటలు, డ్యాన్స్‌లు, స్కిట్స్ ద్వారా మూఢనమ్మకాలు, విద్య, వైద్యం, లౌకిక తత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ భరత్‌తో పాటు జెవివి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు త్రిమూర్తులు రెడ్డి, మురళీధర్, జిల్లా అధ్యక్షులు సుధీర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ మాట్లాడారు. విద్యార్థులకు పలు అంశాలపై సైన్స్ జాతా ద్వారా అవగాహన కల్పించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. శాస్త్రీయ సమాజాన్ని నిర్మించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. శాస్త్ర, సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. విద్యార్థులకు కూడా అవగాహన కల్పించాలని ఆయన అభిప్రాయం చేశారు. ఈ సందర్భంగా 22 మంది కళాకారులు తమ కళా ప్రదర్శన ద్వారా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి చైతన్యం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, నగర కార్యదర్శి సాయి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బసవరాజు, బాలోత్సవం కమిటీ కార్యదర్శి శేషయ్య, సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు రఘుబాబు, జెవివి సైన్స్ విభాగం నాయకులు విజయ్ కుమార్, సమతా విభాగం కన్వీనర్ రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ టీములు ఏర్పాటు

- జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం
- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన టీములను సోమవారం లోపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని కచ్చితంగా తెలుసుకోవాలని ఆదేశించారు. ఏ పోలింగ్ స్టేషన్ లో కూడా టాయ్లెట్ విత్ రన్నింగ్ వాటర్, ర్యాంప్, విద్యుత్ సౌకర్యం లేకుండా ఉండకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది ఒకరోజు ముందుగానే వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు విధులు నిర్వహించేందుకు వెళతారని, వారికి కూడా ఈ సౌకర్యాలు అవసరం అనే విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. జర్నలిస్టు హౌసింగ్ స్కీం కింద జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల వెరిఫికేషన్ ఆరవస్టెప్ వ్యాలిడేషన్ ఆధారంగా ఉండకూడదని కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లను ఆదేశించారు. ఐదెకరాల పొలం ఉందా, కారు ఉందా లాంటి అంశాలు వెరిఫికేషన్ చెయ్యాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో ఇళ్ళ స్థలాలు ఇచ్చారా అనే విషయాన్ని వెరిఫై చేయాలని కలెక్టర్ సూచించారు. వెరిఫికేషన్ నివేదిక వచ్చిన తర్వాత కమిటీ సభ్యుల ద్వారా అనర్హులుగా ఉన్న వారిని సోమవారం పిలిపించి, వారికి ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలుసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌కు సూచించారు. అలాగే ఇళ్ళ స్థలాలకు కావలసిన భూమి అంశం కూడా ఫైనలైజ్ చేయాలని ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురంలో శానిటేషన్ పరిశీలన

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి మండలం లోని శ్రీరంగాపురం గ్రామంలో కొద్దిరోజులుగా ప్రజలు విషజ్వరాల బారిన పడుతుండడంతో డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ ఎ.నూకరాజు శ్రీరంగాపురం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న హెల్త్ క్యాంపు , గ్రామంలో సానిటేషన్‌ను పరివేక్షించారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి నీరు నిలువ ఉండకూడదని ఎప్పటికప్పుడు నిలువ లేకుండా చేసుకోవాలని దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి , వాటి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధనగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.నవీన్ కుమార్ , సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్‌వైజర్ నాగలక్ష్మి, నాగన్న, ఎఎన్ఎం భారతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దోమల సమస్యపై దుమారం

-కార్పొరేషన్ 2024 -25 వార్షిక బడ్జెట్ సమావేశం
-మొత్తం ఆదాయం : కూ, 28,574.97 లక్షలు-
-ఖర్చు రూ.21, లక్షలు- మిగులు రూ.7391.97

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ సమావేశంలో నగరంలో దోమల బెడద పై కార్పొరేటర్లు మాట్లాడుతూ ప్రజల అనారోగ్యం పావుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల అలసత్వం వల్లే దోమలు విపరీతంగా పెరిగిపోయాయని కార్పొరేటర్లు విమర్శించారు. దోమల నియంత్రణలో అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని, దోమల బారిన బడి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని చెప్పారు. శనివారం కర్నూలు నగరపాలక సంస్థ 2024-25 వార్షి బడ్జెట్ సమావేశం సుంకేసుల రోడ్డు నందలి ఎస్‌బిఐ కాలనీ నూతన కౌన్సిల్ హాలులో నగర మేయర్ బివై. రామయ్య అధ్యక్షతన కమిషనర్ ఎ. భార్గవ్ తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. బడ్జెట్ సమావేశం ప్రారంభించే ముందు టిడిపి కార్పొరేటర్లు పరమేష్ ఆధ్వర్యంలో చెత్త పన్ను వసూలు చేసి దోమలకు గిఫ్ట్‌గా ఇచ్చిన ప్రభుత్వం, పేరుకు మాత్రమే తడి ,పొడి చెత్త, అందంగా రోడ్లు కంపు కొడుతున్న వీధులు అనే కార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. మేయర్ బడ్జెట్ సమావేశం తర్వాత సమస్యలపై చర్చిద్దాం అంటే వినకుండా పట్టుబట్టి టిడిపి కార్పొరేటర్లు పోడియం ముందుకు వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ "బాగా నటిస్తున్నావు అబ్బబ్బ దిగు తొందరలో ప్రజలు తేలుస్తారు. మీడియా కోసం నటించొద్దు అని ఎద్దేవా చేశారు." ఎంత చెప్పినా వినకుండా ముందు సమాధానం ఇవ్వాలని పట్టుకొట్టడంతో విధి లేని పరిస్థితిలో దోమల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సమాధానం ఇచ్చారు. తదుపరి 2024-25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం ఆదాయం రూ.28,574. 97 లక్షలు, ఖర్చులు రూ.21 లక్షలు, మిగులు రూ.7391.97 లక్షలు, నీటి కోసం రూ.7401.97 లక్షలు కేటాయిస్తున్నట్లు సంక్షిప్తంగా దేనికి దేనికి ఎంతెంత కేటాయిస్తున్నారో చదివి వినిపించారు. ఆప్కాస్ ద్వారా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న 665 మందిలో 660 మంది పనిచేస్తున్నారని మిగిలినవి ఐదు ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. సెక్యూరిటీ గార్డు ఒక ఖాళీ ఉందని వాటి భర్తీ కోసం వారికి చెల్లించే ఇపిఫ్ ,ఇఎస్ఐ వారికి ఇచ్చేవేజులను గురించి వివరించారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేసేందుకు అర్హత ఉన్నవారికి పదోన్నతులు కల్పించడం కోసం అనుమతులు కోరారు. కర్నూలు నగరంలో విలీనమైన ప్రభావిత గ్రామాలలో వ్యక్తులకు టిడిఆర్ ఇచ్చేందుకు అనుమతి కోరారు. కర్నూలు నగర ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి నీటిపారుదల శాఖ ఫిబ్రవరి నుండి సెప్టెంబర్ వరకు అవసరమగు ఒకటి పాయింట్ రెండు టిఎంసి నీటిని గాజులదిన్నె నుండి ఎల్ఎల్‌సి, కె సి కాల్వల నుండి నీరు విడుదల చేసేందుకు సంబంధిత శాఖ ఎస్ఇలకు లేఖ రాసినట్లు తెలిపారు. చికెన్ వేస్ట్ పై పునరాలోచించి వారికి న్యాయం చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. నగరంలో ఎవరు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటే తాము కూడా సహకరిస్తామని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దోమల నియంత్రణకు గ్రీన్‌కో వారితో మాట్లాడి అదనపు వాహనాలను తెప్పించడానికి సహకరిస్తానని ఆయన చెప్పారు. నగర పరిధిలో ఏ వార్డులో ఏ సమస్యలు ఉన్నప్పటికీ తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ భార్గవ్‌తేజ చెప్పారు.కర్నూలు నగరానికి రూ.110 కోట్లతో అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ టిట్కో గృహాల వద్ద ఏర్పాటు చేసుకొని హంద్రీనీవా నుండి పైప్ లైన్ల ద్వారా నీటిని తెచ్చుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.


బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న బివై.రామయ్య

బంద్ విజయవంతం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు చేపట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ జిల్లావ్యాప్తంగా విజయవంతం అయింది. కర్నూలు నగరంలో జిల్లా పరిషత్ నుంచి రాజ్ విహార్ కూడలి, బుధవారపేట మీదుగా కలెక్టరేట్ వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ ర్యాలీ, రాస్తారోకో, ధర్నా వంటి నిరసనలు చేపట్టారు. నిరసనలో కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినదించారు. కేంద్రంలోని బిజెపిని, బిజెపికి మద్దతు ఇస్తున్న రాష్ట్రంలోని పార్టీలను ఓడించాలని నాయకులు పిలుపునిచ్చారు. రైతులు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే కేంద్ర ప్రభుత్వం రైతులపై దాడికి పాల్పడుతోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. సమ్మె విజయవంతానికి జిల్లా వ్యాప్తంగా సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రచార జాతా, సమావేశాలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించారు.

రవాణా రంగంపై కత్తి

జిల్లావ్యాప్తంగా లక్ష మంది వరకూ రవాణా రంగం మీద ఆధార పడి జీవిస్తున్నారు. ఆటోలు, జీపులు, లారీలు వంటి వాహనాలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అలాంటి రవాణా రంగ కార్మికుల మెడపై కేంద్ర ప్రభుత్వం కత్తి పెట్టింది. శతాబ్ద కాలం క్రితం ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ నూతన కార్మిక చట్టాలను అమలులోకి తెచ్చిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు రవాణా రంగం మీద జూలు విదిలించింది. గతంలో ఉన్న 304ఎ సెక్షన్ తొలగించి భారత న్యాయ సంహిత 2023 సెక్షన్ 106-(1) హిట్ అండ్ రన్ 106-(2) పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. వాహన డ్రైవర్లపై అమలు చేయడం వల్ల డ్రైవర్లు ఏదైనా ప్రమాదం చేస్తే రూ.పది లక్షల జరిమానా, పదేళ్ల జైలు శిక్ష విధించాలని ఆ చట్టం చెబుతోంది. దీనివల్ల ఆటో, లారీ ఇతర రవాణా రంగ కార్మికుల వారి జీవితాలు దుర్భరంగా తయారయ్యే ప్రమాదం ఉంది. తక్షణమే భారత న్యాయ సంహిత 2023 చట్టాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిన లక్షలాది మంది నిరుద్యోగ యువకులు వారి కుటుంబ పోషణ కోసం లారీ డ్రైవర్, ఆటో డ్రైవర్‌గా, లైట్ మోటార్లు నడిపే డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరం...

యాభై ఏళ్ల చరిత్ర కలిగిన యుటిఎఫ్ పోరాటాలకు పుట్టినిల్లని, ఉద్యమాలతో ప్రభుత్వ మెడలు వంచి ఉపాధ్యాయుల ప్రతి హక్కునూ కాపాడి, ఒపిఎస్‌ను సాధించుకుంటామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు తెలిపారు. యుటిఎఫ్ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు సంఘం అండగా నిలుస్తుందని అన్నారు. పాత పెన్షన్ విధానం సాధించి తీరుతామని సిపిఎస్ రద్దయ్యే వరకు దశల వారీగా పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఆదివారం కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ నగారా, డప్పులు కొట్టి సంబరాలను ప్రారంభించారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ లోగోను నాయకులు ఆవిష్కరించారు. సభాధ్యక్షులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యుఆర్ఎ.రవికుమార్ వ్యవహరించారు. సభ ప్రారంభానికి ముందు యుటిఎఫ్ పతాకాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు కందుకూరి సురేష్ కుమార్, ఎస్‌టిఎఫ్ఎ పతాకాన్ని నక్కా వెంకటేశ్వర్లు ఎగురవేశారు.

అవీ..ఇవీ..అన్నీ...

ఖరీఫ్ సీజన్‌లో కరువుతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. నూతన ఉపాధ్యాయులకు తీసుకొచ్చిన అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిఒ ప్రతులను దహనం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని ఎపి ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి ఆధ్వర్యంలో నిరసనలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



బిజెపికి బానిస పార్టీలుగా మారాయి

కాంగ్రెస్ నేత తులసి రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రానికి చెందిన వైసిపి, టిడిపి, జనసేన ప్రాంతీయ పార్టీలు బిజెపికి బానిస పార్టీలుగా మారాయని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మూడు పార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా కబాలీలుగా తయారు కావడం శోచనియమన్నారు. రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టిందన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి, ప్యాకేజీకి త్రిలోదకాలు ఇచ్చిందని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్‌కు స్వస్తి పలికిందన్నారు. బిజెపి ప్రాపకం కోసం వైకాపా టిడిపి జనసేన ప్రాకులాడడం అత్యంత గర్హనీయమన్నారు. రాబోవు ఎన్నికలలో దుష్ట చతుష్టయ పార్టీలైన బిజెపి, వైసిపి, టిడిపి , జనసేన పార్టీలను ఓడించి ఇండియా కూటమి పార్టీలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షులు కె. బాబురావు, పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు బి.బతుకన్న, ప్రధాన కార్యదర్శిషేక్ నవీద్, సత్యనారాయణ గుప్త, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు ఇలాజరస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రమీల పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుఉన్న కాంగ్రెస్ నేత తులసి రెడ్డి

ఉద్యమం తీవ్రతరం చేస్తాం

ఉద్యోగ జెఎసి సెక్రటరీ జనరల్ హృదయ రాజు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఎపి ఉద్యోగ జెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ జి.హృదయ రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మూడోరోజు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ ఐక్య కార్యచరణ సమితిలో భాగంగా ఉద్యోగ,ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో తమ నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఎపి ఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్, నగర అధ్యక్షుడు కాశన్న, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి పాల్గొన్నారు. కర్నూలు నగరంలోని పాఠశాలలో ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజన విరామం సమయంలో జెఎసి సెక్రటరీ జనరల్ హృదయ రాజు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ , మెడికల్ రీయంబర్స్‌మెంట్, 11వ పిఆర్‌సి, డిఎ బకాయిలు పేరిట రూ.30వేల కోట్ల మేరకు పెండింగులో ఉన్నాయన్నారు. తక్షణమే వాటిని చెల్లించాలని , 12వ పిఆర్‌సి కమిషన్ వేసినప్పటికీ అమలు కానందున నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయిన కారణంగా వెంటనే 30శాతం మధ్యంతర భృతి (ఐ.ఆర్)ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 70 ఏళ్ల వారికి 10శాతం, 75 పై బడ్డ వారికి 15 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీమేరకు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలన్నారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు టివి రామకృష్ణ, జిల్లా కౌన్సిలర్ మాలిక్ బాషా, మహిళా సభ్యురాలు ఎన్. జ్ఞాన శిరోమణి, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిరసనను ఉద్దేశించి మాట్లాతున్న హృదయరాజు



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట, ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

జగనన్న పథకాలతో మహిళలకు ఉపాధి

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి
- మహిళకు పెద్దపీట వైసిపితోనే - బుట్టా రేణుక

ప్రజాశక్తి - నందవరం

జగనన్న పథకాలతో మహిళ లోకానికి ఉపాధి లబ్ధి చేకూరుతోందని, మహిళల అభివృద్ధికి కృషి చేసిన ఏకైక పార్టీ వైసిపి అని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక తెలిపారు. శనివారం 'వైఎస్‌ఆర్ ఆసరా' నాలుగో విడత కింద స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ రుణాలకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నందవరం మండంలోని 648 గ్రూపులకు రూ.2.60 కోట్లు, నాలుగు విడతలు కలిపి మండలానికి రూ.10.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మాఫీ చేసినట్లు తెలిపారు. అనంతరం వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, ఇన్‌ఛార్జీ బుట్టా రేణుకను పెద్ద గజమాలతో వైసిపి నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. డిఆర్‌డిఎ పీడీ సలీం బాష, తహాశీల్దార్ ఓబులేసు, ఎంపిడిఒ కిరణ్ మోహన్ రావు, ఎసి.శ్రీనివాసులు, ఎపిఎం వీరన్న, జడ్‌పిటిసి సభ్యులు నిఖిల్ చక్రవర్తి, వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, శివారెడ్డి గౌడ్, ముగతి విరుపాక్షి రెడ్డి, నందవరం సర్పంచి తోట సావిత్రి, పేట శ్రీనివాస్ రెడ్డి, గంగవరం రఘునాథ్, రమేషప్ప గౌడ్, పొంపయ్య, వెంకటేశ్వర రెడ్డి, అత్తావుల్లా, హాలహర్వి తిమ్మప్ప, గురజాల వీరస్వామి పాల్గొన్నారు.

ఇవిఎంల పనితీరుపై అవగాహన

ప్రజాశక్తి - ఆదోని

ఇవిఎం యంత్రాల పనితీరుపై బిఎల్‌ఒలకు, సెక్టోరల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో డిఎల్‌పిఒ కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప ఆధ్వర్యంలో అవగాహ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని 256 పోలింగ్ కేంద్రాలకు గాను విడతల వారీగా 47వ పోలింగ్ కేంద్రం నుంచి 97వ పోలింగ్ కేంద్రంలో ఉన్న బిఎల్‌ఒలు, సెక్టోరల్ ఆఫీసర్లకు ఇవిఎం యంత్రాల పనితీరుపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇవిఎం యంత్రాలపై, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్‌ల పని తీరుపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఓటర్లు తడబాటుకు గురికాకుండా యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇందుకోసం డెమో ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల సీనియర్ సహాయకులు ఖాసీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నందవరంలో మొదలైన టిడిపి పల్లెనిద్ర

ప్రజాశక్తి - నందవరం

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' భాగంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి 'పల్లెనిద్ర' కార్యక్రమాన్ని మండలంలోని గురజాల గ్రామం నుంచి మొదలుపెట్టారు. మొదట గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి ఇసుక లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కేవలం టిడిపితోనే సాధ్యమని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గ్రామాలు అభివృద్ధి చెందేందుక రూ.కోట్లు మంజూరు చేశారని చెప్పారు. అలాంటి నాయకుని కాదని.. బటన్ నొక్కే నాయకుని ఎన్నుకోవడంతో గ్రామాలు 20 ఏళ్ల పాటు వెనుక పడ్డాయని తెలిపారు. మరోసారి జగన్ ముఖ్యమంత్రి అయితే గ్రామాలు అంధకారంలోకి వెళ్తాయని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందేందుకు ప్రజలందరూ టిడిపికి ఓటు వేయాలని కోరారు. టిడిపి సీనియర్ నాయకులు ముగతి ఈరన్న గౌడ్, మాధవరావు దేశాయి, నాగరాజు గౌడ్, గజేంద్ర రెడ్డి, బాలరాజు, మిట్టాసోమాపురం వీరేష్, ఐటిడిపి వీరేష్, పరశు రాముడు, జబ్బార్, ఆది శేషు పాల్గొన్నారు.



పూజ చేసి పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

20న కలెక్టరేట్ ముట్టడి

- ఎపి ఎన్‌జిఒస్ జిల్లా అధ్యక్షులు వెంగళ్‌రెడ్డి
- ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ జెఎసి నిరసన
- యుటిఎఫ్ నాయకుల మద్దతు

ప్రజాశక్తి - ఆదోని

సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈనెల 20న తలపెట్టిన 'చలో కలెక్టరేట్ ముట్టడి'కి ఉద్యోగులు సిద్ధం కావాలని ఎపి ఎన్‌జిఒస్ జిల్లా అధ్యక్షులు వెంగళ్‌రెడ్డి కోరారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ జెఎసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఉద్యోగుల జెఎసి కన్వీనర్ రమేష్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంగళ్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 11న చీఫ్ సెక్రటరీకి వినతిపత్రం అందజేశామని తెలిపారు. చర్చల పేరుతో పిలిచి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈనెల 14 నుంచి 17 వరకు నల్లబ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన తెలిపారని అన్నారు. ఆందోళనను తీవ్రతరం చేసే దిశగా ఈనెల 20న కలెక్టరేట్ ముట్టడికి జెఎసి పిలుపు ఇచ్చిందని తెలిపారు. కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్తామని చెప్పారు. ఉద్యోగ సంఘాలు ఎవరికి వారే ఉండడం వల్లనే దశాబ్ద కాలంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేస్తామని ఇటీవల ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సిపిఎస్‌ను రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిపిఎస్‌ను అమలు చేసి ఉద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. కిందిస్థాయి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన ఐఎఎస్ అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని, దాడులు చేస్తూ హత్యలకు కూడా తెగబడుతున్నారని విమర్శించారు. భద్రత కల్పించని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి ఆస్తులు కొల్లగొట్టడానికే సరిపోయిందని, ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లోని ఎఎన్‌ఎంల పరిస్థితి అధ్వానంగా ఉందని, వెంటనే ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు పెంచాలని కోరారు. ఈ నిరసనకు యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు యాసిన్ బాష, ఆదోని ఎన్‌జిఒస్ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, యుటిఎఫ్ నాయకులు సునీల్ రాజ్ కుమార్, మల్లికార్జున, ఎపిటిఎఫ్ నాయకులు రఘురామయ్య, అమలనాథన్, ఆర్‌టిసి యూనియన్ నాయకులు హరిబాబు, ఆరోగ్య స్వామి, అంజి, వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు సురేష్, ఎపి ఎన్‌జిఒస్ నాయకులు షేకప్ప, ఉషారాణి, బజారి, నాగేంద్ర, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ ఉన్నారు. **ఆలూరు** తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఎపి జెఎసి ఛైర్మన్ మోహన్, ఎన్‌జిఒస్ మండల కార్యదర్శి బాలకృష్ణ, పెన్షనర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులు రామకృష్ణ, పెన్షనర్లు గోవిందప్ప, మజర్ బాష, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాసీం, ఎస్‌టియు మండల అధ్యక్షులు అశ్విన్ కుమార్, ఎపిటిఎఫ్ జిల్లా సభ్యులు శేషయ్య, 4వ తరగతి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు రంగస్వామి, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు బసవన్న గౌడ్, ఎన్‌జిఒస్ సభ్యులు శేఖర్, ఉలిగప్ప పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో యుటిఎఫ్ నాయకులు గుమ్మల బాబు, అబ్దుల్ సలీం, తాజుద్దీన్‌లు ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఉపాధ్యాయులు ఉమా, మణికుమారి, రంగస్వామి, భాస్కర్, రామచంద్రరావు, మహబూబ్ బాషా, ఈరన్న పాల్గొన్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న వెంగళ్‌రెడ్డి



ఆలూరులో మాట్లాడుతున్న ఎన్‌జిఒస్ నాయకులు శేఖర్



గోనెగండ్లలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల పరిశీలన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ బూత్‌లను తహశీల్దార్ శేషారెడ్డి పరిశీలించారు. శనివారం వెంకటగిరి, బనవాసి గ్రామంలో పోలింగ్ బూత్‌లను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బనవాసి గ్రామంలో 171, 172వ బూత్‌లకు రవాణా సౌకర్యం లేకపోవడం, పోలింగ్ జరిగే సమయంలో వైసిపి గ్రామ నాయకుని ఇంట్లో నుంచి దారి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఆ బూత్‌లను పంచాయతీ కార్యాలయానికి మార్చాలని టిడిపి నాయకులు నాయకులు కురువ అయ్యాలప్ప తహశీల్దార్‌ను కోరారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గురురాజు, సచివాలయ సర్వేయర్ విజయ్ కుమార్, విఆర్‌ఒ హఫీజ్ పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న తహశీల్దార్ శేషారెడ్డి

నియంతృత్వ, నిరంకుశ విధానాలు అప్రజాస్వామికం

- యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నియంతృత్వ, నిరంకుశ విధానాలు అప్రజాస్వామికమని, ఈ విధానాలతో ఉద్యమాలను ఆపలేరని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్-19 ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో హక్కుల కోసం శాంతియుత ధర్నాలు, నిరసన తెలిపే హక్కు ఉందని తెలిపారు. తమ హక్కులను సాధించుకునేందుకు అనేక సంవత్సరాలుగా నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 2019 నుంచి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ, నిరంకుశ, నియంతృత్వ విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. ఈనెల 27న ఎపి జెఎసి ఆధ్వర్యంలో జరిగే 'చలో విజయవాడ'లో పాల్గొనకూడదంటూ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్‌కు ఎమ్మిగనూరు పోలీసులు నోటీసులు అందజేశారు. ఉద్యోగులను వేధిస్తే తిరుగుబాటు తప్పదని, 30 శాతం ఐఆర్‌తో పాటు ఆర్థిక బకాయిలన్నింటినీ చెల్లించాల్సిందేనని ఆయన కోరారు. స్పందించకపో ఈనెల 27న 'చలో విజయవాడ'ను చేపట్టి తీరుతామని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించడంతోపాటు, నూతన పిఆర్‌సిని అమలు చేయాలని, పిఆర్‌సి అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు.



దేవపాల్‌కు నోటీస్ అందజేస్తున్న పోలీసులు

భానుడి భగభగ...

- ఫిబ్రవరిలోనే పెరిగిన ఉష్ణోగ్రతలు
- బయటికి వెళ్లడానికి భయపడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - హోళగుంద

ఫిబ్రవరి నెల ముగియకముందే భానుడు భగభగ అంటూ ప్రతాపం చూపుతున్నాడు. ఎండలు దంచి కొడుతుండడంతో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. బయటికి వెళ్లడానికి ప్రజలు భయపడుతున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడు ప్రతాపం మొదలవుతోంది. గత మూడేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఎండలు ఫిబ్రవరి నెలలోనే అమాంతంగా పెరిగిపోవడంతో మార్చి, ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. రేపటి నుంచి ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువ నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఆర్థికంగా బలపడిన కుటుంబాలు ఎండ తాకిడిని తట్టుకోలేక ఇంటి దగ్గర ఉన్నా గడిచిపోతుంది. చిన్న పరిశ్రమల కార్మికులు, ఉపాధి హామీ పనులకు వెళ్లే గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. చిన్న పరిశ్రమల యాజమాన్యం, ఉపాధి హామీ అధికారులు ఎండ వేడి నుంచి కార్మికులను, కూలీలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ముఖ్యంగా తాగునీరు, నీడ అవసరం

వేసవికాలం మొదలైందంటే ప్రతి ఒక్కరికీ తాగునీరు, ఎండ వేడిని తట్టుకోవడానికి నీడ అవసరం. ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించే ప్రదేశంలో కచ్చితంగా పందిళ్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందుబాటులో ఉంచాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు. ప్రయివేట్, ప్రభుత్వ కార్యాలయాల దగ్గర తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల యాజమాన్యంపై ఉంది.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

గ్రామీణ, మండల, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా జనసంచారం ఉండే ప్రదేశాలలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలని ప్రజల కోరుతున్నారు. గతంలో ఆయా శాఖల అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ వంతు కృషి చేశారు. ఈ ఏడాది కూడా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులు చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్రమశిక్షణతో బంగారు భవిష్యత్తు

- ప్రిన్సిపల్ పద్మావతి
- బనవాసి నవోదయలో రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపులో వంటల కార్యక్రమం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

క్రమశిక్షణతో భవిష్యత్తు బంగారుమయం అవుతుందని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇ.పద్మావతి తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయంలో ఈనెల 16 నుంచి 18 వరకు జరిగే రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపు కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి 9 నవోదయ విద్యాలయాల భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 98 మంది విద్యార్థులు హాజరయ్యారు. శనివారం రెండో రోజు విపత్తుల సమయంలో చేయాల్సిన పనులు, వంటల కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఇ.పద్మావతి మాట్లాడారు. చదువుకు క్రమశిక్షణ తోడైతే బంగారానికి పరిమళం అబ్బినట్లుంటుందని తెలిపారు. నవోదయలో ఉన్నత చదువులు అభ్యసిస్తున్న విద్యార్థులు సేవాభావం, దేశభక్తి, క్రమశిక్షణ అలవర్చుకునేలా ప్రత్యేక శిక్షణ ఇస్తూ తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. సేవా కార్యక్రమాలతో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్, అడ్మినిస్ట్రేటర్ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కర్ణాటకకు చెందిన సభ్యుల ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగుతుందని చెప్పారు. జవహర్ నవోదయ విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ కె.చంధీరన్, స్కౌట్ మాస్టర్ బాబురావు నింబూరె, గైడ్ కెప్టెన్ మల్లేశ్వరి, శిక్షణ పరిశీలకులు అనిల్ శాస్త్రి, రమేష్, శివ కుమార్, విద్యాలయ స్కౌట్ కెప్టెన్ అరవింద్ భట్, గైడ్ కెప్టెన్ మీనా చంద్రన్ పాల్గొన్నారు.



విద్యార్థులను నైపుణ్యాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ పద్మావతి

ఒపిఎస్‌ను మేనిఫెస్టోలో చేర్చాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగుల పాత పెన్షన్ విధానం పునరుద్ధరణను పార్టీ మేనిఫెస్టోలో చేర్చాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. శనివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆదోని ఇన్‌ఛార్జీ మల్లప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం పాత పెన్షన్ ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. పిఆర్‌సి అరియర్స్ ఇవ్వలేదని తెలిపారు. మెగా డీఎస్సీని విడుదల చేస్తామని చెప్పి చివరికి 6100 పోస్టులు మాత్రమే విడుదల చేశారన్నారు. పోరాడి సాధించుకున్న అప్రెంటీస్ విధానం రద్దును మళ్లీ ఈ డీఎస్సీలో పెట్టారన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయులు సమస్యలు మేనిఫెస్టోలో పెట్టేవిధంగా ప్రయత్నం చేస్తానని మల్లప్ప హామీ ఇచ్చారు. జనసేన మండల అధ్యక్షులు తాహేర్ వలీ, జిల్లా ఆడిట్ సభ్యులు మల్లికార్జున, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, నరసయ్య గౌడ్, జనార్ధన్, బసప్ప, కృష్ణుడు, నారాయణ, మహాదేవ, లింగన్న, విష్ణు, రిషికేశ్, ఉరుకుందయ్య, సాధిక్ పాల్గొన్నారు.



మల్లప్పకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

- విఆర్‌ఎల జెఎసి నాయకులు తిమ్మప్ప

ప్రజాశక్తి-ఆలూరు

విఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల జెఎసి నాయకులు తిమ్మప్ప కోరారు. శనివారం ఆర్‌ఐ బసవన్న గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొన్నేళ్లుగా పని చేస్తున్న విఆర్‌ఎలకు పే స్కేల్ ఇవ్వాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు 2018 నుంచి రికవరీ చేసిన రూ.3 వేల డిఎ బకాయిలను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ చెల్లింపు వయోపరిమితితో నిమ్మితం లేకుండా వారసులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. విఆర్‌ఎలు రత్నమ్మ, నాగరాజు, లక్ష్మీకాంత్, అశోక్, రంగమ్మ పాల్గొన్నారు.



ఆర్‌ఐకి వినతిపత్రం అందజేస్తున్న విఆర్‌ఎలు

జన ఔషధి కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పెద్దకడబూరులోని రైతు సహకార పరపతి సంఘం ఆవరణలో శనివారం జనరిక్ ఔషధి కేంద్రాన్ని ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షులు బాపురం హనుమంతరెడ్డి చేతుల మీదుగా సెక్రటరీ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన ఔషధి కేంద్రంలోని ఔషధాలను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫార్మాస్యూటికల్, మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా తరపున 50 శాతం నుంచి 90 శాతం వరకు తక్కువ ధరలో అత్యంత నాణ్యమైన అన్ని రకాల జబ్బులకు మందులు బయట షాపుల్లో కంటే అతి తక్కువ ధరకు లభిస్తాయన్నారు. ప్రజలు ఔషధాల కోసం ఎక్కువ డబ్బులు వృథా చేసుకోనవసరం లేదన్నారు. జన ఔషధి కేంద్రంలో దాదాపు 1,759 రకాల నాణ్యమైన ఔషధాలు లభిస్తాయని తెలిపారు. అతి ముఖ్యమైన సర్జికల్ పరికరాలు, సర్జికల్ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశ్రాంత విఆర్‌ఒ రామలింగారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, కెడిసిసి బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ భాస్కర్, జె.అబ్రహాం, కోసిగి మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ బొగ్గుల అర్లప్ప, వైసిపి సీనియర్ నాయకులు జగతప్ప, ముక్కరన్న, వార్డు సభ్యులు బ్రహ్మయ్య, క్లర్క్ బిఎం.నారాయణ, ఫార్మాసిస్ట్ తారాబాయి, సిబ్బంది వీరేష్, రామస్వామి, జాము ఆంజనేయ, మోట్రూ దస్తగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

19 నుంచి 'కౌలుట్ల' బ్రహ్మోత్సవాలు

- ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో కొలువైన శ్రీకౌలుట్ల చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 25 వరకు జరగనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ధర్మకర్త హనుమంత రెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19న స్వామి వారి పర్వతారోహణం, 20న ధ్వజారోహణం, అంకురార్పణ, 21న స్వామివారి కల్యాణోత్సవం, 22న రత కలశ స్థాపన, రతంగ హోమం, 24న స్వామివారి రథోత్సవం, 25న వసంతోత్సవం, చక్రస్నానంతో ఉత్సవాలు ముగియనున్నట్లు చెప్పారు. రథోత్సవం రోజు కరిడికొండ కరణం హనుమంతప్ప, పార్వతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వామి వారి సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం దాతలు తాగునీటి వసతి కల్పించడానికి ముందుకు రావాలని కోరారు.



ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి

- పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య

ప్రజాశక్తి - ఆదోని

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, ఆదోని అధ్యక్షులు అనిల్ కుమార్, సహాధ్యక్షులు బడుగు బసవరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆదోనిలోని ఎపి ఎంటిఎఫ్ కార్యాలయంలో సమావేశంలో వారు మాట్లాడారు. గత ఎన్నికల ముందు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లయినా పట్టించుకోలేదని తెలిపారు. సిపిఎస్ ఉద్యోగుల నెలవారీ జీతంలో మినహాయింపు చేసుకున్న 10 శాతం సొమ్ము, మ్యాచింగ్‌గా ప్రభుత్వం ఇవ్వాల్సిన 10 శాతం సొమ్మును సిపిఎస్ ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయకుండా ప్రభుత్వం దారి మళ్లించడం అన్యాయమన్నారు. తమ డిమాండ్ల సాధించుకోవడానికి ప్రజాస్వామ్యబద్ధంగా చేసే ఉద్యమాలను అణచివేయడం తగదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక భాగంగా చూడాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్ కుమార్

'స్పందించే హృదయాలు' ఆధ్వర్యంలో

పేద విద్యార్థులకు చేయూత

ప్రజాశక్తి - గోనెగండ్ల

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి చేయూత అందించారు 'స్పందించే హృదయాలు' సంస్థకు చెందిన ఉపాధ్యాయులు. శనివారం గోనెగండ్లలో స్పందించే హృదయాలు సంస్థ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక బస్టాండ్ పాఠశాల ఆవరణలో కడిమెట్ల గ్రామానికి చెందిన ముగ్గురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 2 జతల బట్టలు, రూ.2 వేల నగదు చొప్పున అందజేశారు. అలాగే గోనెగండ్ల లక్ష్మీ పేట ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు, బీసీ ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున నగదును అందజేసి మానవత హృదయాన్ని చాటుకున్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బతకన్న, సుంకన్న, వెంకటేశ్వర్లు, విజయభాస్కర్, జానకి రాముడు, సాధిక్, అనిత, పర్వీన్ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు



బంద్ విజయవంతం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు చేపట్టిన దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ జిల్లా వ్యాప్తంగా విజయవంతం అయింది. నంద్యాల పట్టణంలో టెక్కే మార్కెట్ యార్డు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద సభ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ర్యాలీ, రాస్తారోకో, ధర్నా వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నిరసనలో కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యతిరేకంగా నినదించారు. కేంద్రంలోని బిజెపిని, రాష్ట్రంలో బిజెపికి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలని నాయకులు పిలుపునిచ్చారు. రైతులు వారి సమస్యల కోసం పోరాడుతుంటే కేంద్ర ప్రభుత్వం రైతులపై దాడికి పాల్పడుతోందని తెలిపారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. సమ్మె విజయవంతానికి జిల్లా వ్యాప్తంగా సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రచార జాతా, సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు.

రవాణా రంగంపై కత్తి

జిల్లా వ్యాప్తంగా లక్ష మంది వరకూ రవాణా రంగం మీద ఆధార పడి జీవిస్తున్నారు. ఆటోలు, జీపులు, లారీలు, వంటి వాహనాలను నడుపు కుంటూ జీవనం సాగిస్తున్నారు. అలాంటి రవాణా రంగ కార్మికుల మెడపై కేంద్ర ప్రభుత్వం కత్తి పెట్టింది. శతాబ్ది కాలం క్రితం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ నూతన కార్మిక చట్టాలను అమలులోకి తెచ్చిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు రవాణా రంగం మీద జూలు విదిలించింది. గతంలో ఉన్న 304ఎ సెక్షన్ తొలగించి భారత న్యాయ సంహిత 2023 సెక్షన్ 106-(1) హిట్ అండ్ రన్ 106-(2) పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. వాహన డ్రైవర్లపై అమలు చేయడం వల్ల డ్రైవర్లు ఏదైనా ప్రమాదం చేస్తే పది లక్షల రూపాయలు జరిమానా, పది సంవత్సరాలు జైలు శిక్ష విధించాలని ఆ చట్టం చెబుతోంది. దీనివల్ల ఆటో, లారీ ఇతర రవాణా రంగ కార్మికుల వారి జీవితాలు దుర్భరంగా తయారయ్యే ప్రమాదం ఉంది. తక్షణమే భారత న్యాయ సంహిత 2023 చట్టాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిన లక్షలాది మంది నిరుద్యోగ యువకులు వారి కుటుంబ పోషణ కోసం లారీ, ఆటో, లైట్ మోటార్లు నడిపే డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు.

అవీ..ఇవీ.అన్నీ...

ఖరీఫ్ సీజన్‌లో కరువుతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. నూతన ఉపాధ్యాయులకు తీసుకొచ్చిన అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో జీఓ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని ఎపి ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



డిమాండ్లు నెరవేర్చకపోతే పోరాటమే..

- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి
- ఉద్యోగుల బకాయిలు, పిఆర్‌సి అరియర్స్ చెల్లించాలి
- అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలి
- ఎపి జెఎసి ఛైర్మన్ మణిశేఖర్ రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు



నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న జెఎసి నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ఎపి జెఎసి నేతలు హెచ్చరించారు. రాష్ట్ర ఐక్య కార్యాచరణ సమితి (ఎపి జెఎసి) పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారానికి శనివారం స్థానిక ఎన్‌జిఒ హోమ్ నుండి ఎపి జెఎసి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ మణిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బకాయిలన్నీ తక్షణమే చెల్లించాలన్నారు. తాత్కాలిక భృతిని 30 శాతం ప్రస్తుత ధరలకు అనుగుణంగా చెల్లించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి బిసి హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాడు పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా తక్షణమే సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించా లని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్-1938 రాష్ట్ర కార్యదర్శి నగరి శ్రీనివాసులు మాట్లాడుతూ టీచర్లకు అప్రెంటీస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సెల్ బకాయిలు చెల్లించాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పివి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులపై భౌతిక దాడులు ఆపాలని, డిఎ అరియర్స్, 11వ పిఆర్సి అరియర్స్ తక్షణమే చెల్లించాలన్నారు. ఎస్‌టియు జిల్లా ప్రెసిడెంట్ మౌలాలి మాట్లాడుతూ జెఎసి నాయకులతో సిఎం ముఖాముఖి చర్చలు జరిపి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ పిఆర్‌సి కమిషన్ వేసి ఎనిమిది నెలలవుతున్నా కమిషనర్ ఉద్యోగ సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఆలస్యం చేస్తున్నందున 30 శాతం ఐఆర్‌ను 01.07.2023 నుండి తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను పాత పద్ధతిలో చెల్లించాలని, పెన్షన్లకు ఒకటవ తేదీన పెన్షన్ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ సభ్యులు నర్సారెడ్డి, నారాయణరెడ్డి, **మిగతా 6వ పేజీలో...**

పిహెచ్‌సి సిబ్బందిపై ఆగ్రహం

- విధులకు హాజరు కాని వారికి మెమోలు జారీ
- తిమ్మాపురం పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం తిమ్మాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. హాజరు కాని వారికి మెమోలు జారీ చేసి, ఒక రోజుకు సంబంధించి వేతనం నిలిపివేయాలని డిఎంహెచ్ఒ ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహానంది గ్రామానికి చెందిన గిరిజన మహిళ ప్రసవించగా బ్యాంకు ఖాతా లేకపోవడం వల్ల ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థికసహకారంతో పాటు ఇతర ప్రయోజనాలు పొందేందుకు తక్షణమే తిమ్మాపురంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బందిని ఆసుపత్రికి పిలిపించి అక్కడికక్కడే బ్యాంకు ఖాతాను తెరిపించారు. అలాగే మరో మహిళకు కూడా జీరో అకౌంట్‌ను చేయించారు. అనంతరం డిఎంహెచ్ఒ మాట్లాడుతూ గర్భవతులు వైద్యులు చెప్పిన సలహాలు, సూచనలు పాటించి, ఎలాంటి ప్రమాదం లేని ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రిలో జరుపుకోవాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లడం వల్ల వేలకొద్ది రూపాయలు భరించడం పేదవారికి సాధ్యపడదని తెలిపారు. గిరిజన మహిళలకు పురుడు పోసిన డాక్టర్ భగవాన్‌దాస్, స్టాఫ్ నర్స్ స్వరూపలను అభినందించారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. మార్చి 3వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లను తనిఖీ చేసి, హెచ్ఎంఐఎస్ పోర్టల్, ఆర్‌సిహెచ్ పోర్టల్, ఎఫ్‌డిపి, టిబి, యుక్త్ భారత్, ఎల్సిడిసి సర్వే పర్యవేక్షించారు.


హాజరుపట్టికను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

'ఎడెక్స్' ఒప్పందాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్

ప్రజాశక్తి - నంద్యాల

ఆన్‌లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ సంస్థతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల లోని తెలకపల్లి నరసింహయ్య భవన్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం డక్కా కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్నకుమార్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాల ముసుగులో ప్రభుత్వ విద్యా రంగంలో ప్రయివేటు సంస్థల జోక్యం, ఆన్‌లైన్ కోర్సుల విధానం తీసుకురావడం ప్రభుత్వ విద్యా రంగానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిగ్రీ చేరే విద్యార్థుల సంఖ్య లక్ష మందికి పడిపోయిందన్నారు. నాలుగేళ్ల డిగ్రీ డ్రాపౌట్స్‌ను పెంచుతుందని, ఇటువంటి పరిస్థితుల్లో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసి, అధ్యాపకులను నియమించి డిగ్రీ విద్యను, ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాల్సి ఉందని, కానీ ఆన్‌లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ సంస్థతో ఒప్పందం మరింత ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. టెక్నాలజీ ఎప్పటికీ టీచర్‌కి ప్రత్యామ్నాయం కాదని యునెస్కో విడుదల నివేదికలో వెల్లడించిందని చెప్పారు. కోవిడ్ సమయంలోనే ఆన్లైన్ కోర్సులు వల్ల విద్యార్థికి చదువు దూరం అయిందని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఆన్లైన్ కోర్సులు తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ విద్యను నీరుగార్చి, ప్రైవేటు సంస్థలు ప్రోత్సహించి భవిష్యత్తులో పూర్తిగా విద్యను ఆన్లైన్ విధానంలో తీసుకొచ్చేందుకేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే వందల కోట్లు ముట్టచెప్పిన బైజూస్ ఒప్పందం వలన విద్యార్థులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ఇదే మాదిరిగా ఎడెక్స్ కంపెనీకి కోట్ల రూపాయలు కట్టపెట్టేందుకే ఈ ఒప్పందం చేశారని విమర్శించారు. ఇది కేవలం ఎన్నికల్లో లబ్ది కోసమేనని అన్నారు. విద్యార్థులకు నష్టం వాటిల్లే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనకు సిద్ధంమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు దినేష్, ప్రతాప్, పల్లె మధు, కిరణ్, వర్ధన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్

ప్యాపిలి మండలానికి పర్యాటక శోభ

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి మండలానికి పర్యటక శోభ మరింత మెరుగుపడిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంగలాంపల్లి చెరువు వద్ద రూ.3 కోట్లతో చేపట్టిన పర్యాటక వసతుల అభివృద్ధికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రెస్టారెంట్‌లో స్థానిక నాయకులతో కూర్చుని ముచ్చటించి..టీ తాగారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఆర్డీవో, తహసీల్దార్, జడ్పీటీసీ శ్రీరామరెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, బోరా మల్లికార్జునరెడ్డి, కొండాపురం రంగస్వామి, భువనేశ్వర రెడ్డి, బోరెడ్డి రాము, ప్రభాకర్ రెడ్డి, ముత్తు నిజాం, శ్రీనివాసులు, అంజి, షాషావలి తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి


మాట్లాడుతున్న ఆర్‌డిఒ మల్లికార్జున రెడ్డి

సమస్యాత్మక కేంద్రాలను గుర్తించాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో సమస్యాత్మక కేంద్రాలను గుర్తించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ మల్లికార్జున రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో పోలీసులు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం తహశీల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ డిఎస్పి రఘువీర్, సిఐలు రమేష్ బాబు, హనుమంతనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్ట్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల : ఆచార్య ఎన్‌జి రంగా యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆప్కాస్‌లో చేర్చాలని ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు పుల్లయ్యలు డిమాండ్ చేశారు. ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేటి నుండి జరుగుతున్న సమ్మెలో భాగంగా శనివారం కాంట్రాక్ట్ కార్మికులు ఆర్ఎఆర్ఎస్ ఎదుట నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకురాలు నాగేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీనిచ్చి నేటికీ నెరవేర్చక పోవడం దుర్మార్గమన్నారు. యూనివర్సిటీ పొలాల్లో పని చేసే సందర్భంగా ఏ ప్రమాదం జరిగినా అధికారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు అయ్యన్న, రమణయ్య, దివాకర్, నాగరాజు, చిన్న నరసయ్య, సుజాత, రమ్య, చిన్న వెంకటలక్ష్మి, మాధవి, జ్యోతి, పార్వతి, లీలావతి, హసీనాబాను తదితరులు పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న కార్మికులు

ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ప్రణాళిక రచనతో వేగవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు 16 కమిటీల నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి ఎన్నికల సంసిద్ధతపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ఎన్నికల సంఘం సూచించిన అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండి విధులను నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ విధుల నిర్వహణకు అన్ని శాఖల సిబ్బంది వివరాలు తెప్పించుకొని రాండమైజేషన్ పద్ధతిలో విధుల కేటాయింపునకు సిద్ధంగా ఉండాలని మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారిని ఆదేశించారు. అన్ని కళాశాలలు, విద్యాసంస్థల్లో ఇంకా ఓటు హక్కు నమోదు చేసుకోని విద్యార్థులను గుర్తించి ఫారం-6 ద్వారా వివరాలు సేకరించి నమోదు చేసే ప్రక్రియపై దృష్టి సారించాలని స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు. పోలింగ్ నిర్వహించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ఇవ్వాలని ట్రైనింగ్ మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారికి సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరఫరా లోటుపాట్లు లేకుండా నివేదికలు తయారు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన, భద్రత, ట్రాన్స్‌పోర్ట్ తదితర అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాలని ఈవిఎం మేనేజ్మెంట్ నోడల్ అధికారికి సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు వివరాలపై పర్యవేక్షించేందుకు యంసిసి బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ నోడల్ అధికారులను ఆదేశించారు. కమ్యూనికేషన్ ప్లాన్, ఎలక్ట్రోరల్ రోల్‌పై ఎప్పటికప్పుడు చర్యలు చర్యలు తీసుకోవాలని సంబంధిత కమిటీ నోడల్ అధికారులకు సూచించారు.


ఫోటో.. నోడల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని ప్రగతి చెవి, ముక్కు, గొంతు, చిన్న పిల్లల ఆసుపత్రి 3వ వార్షికోత్సవం సందర్భంగా చెవి, ముక్కు, గొంతు సమస్యలతో పాటు చిన్న పిల్లలలో వచ్చే సంబంధిత వ్యాధులకు శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చెవి, ముక్కు, గొంతు వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీకాంత్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రగతిల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రగతి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. వినికిడి పరీక్షలు చేసి అవసరమైన పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెవి నొప్పి, చీము, రక్తం కారుట, వినికిడి సమస్యలు, తెగిన చెవి కుట్టుట, జలుబు, తలనొప్పి, సైనసైటిస్, ముక్కులో అలర్జీ, ముక్కు దూలము వంకర, ముక్కు నుండి రక్తం కారుట, గొంతు నొప్పి, బొంగురు పోవుట, టాన్సిలైటిస్ నోటిలో పుండు, స్వరపేటిక క్యాన్సర్, థైరాయిడ్ గడ్డలు, చిన్న పిల్లలలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయబడునని వెల్లడించారు. డాక్టర్ ప్రగతి మాట్లాడుతూ చలికాలం నుండి వేసవి సీజన్‌లోకి వెళుతున్న సందర్భంగా వాతావరణంలో వచ్చే మార్పుల వలన పిల్లలలో అనేక వ్యాధులు సంభవించవచ్చాన్నారు. ముఖ్యంగా ఎండలు పెరగడం వలన పిల్లలు త్వరగా డీ హైడ్రేషన్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ప్రతి ఏటా ప్రగతి ఆసుపత్రిలో ఫిబ్రవరి 17న ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


చెవి సంబంధిత వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీకాంత్


చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ ప్రగతి

ఒపిఎస్‌ను మేనిఫెస్టోలో చేర్చిన వారికే మద్దతు : యుటిఎఫ్

ప్రజాశక్తి - బనగానపల్లె : పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పార్టీలకు మద్దతిస్తామని యుటిఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు సత్య ప్రకాష్ పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఓట్ ఫర్ ఒపిఎస్ కార్యాచరణలో భాగంగా శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎన్.ప్రతాప్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో షేర్ చేయాలని అధిష్టానం దృష్టికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తీసుకుపోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒపిఎస్ అమలు కోసం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు కె.యం.నాగరాజు, సతీష్ కుమార్, మనోహర్, పుల్లయ్య, పూజారి శ్రీనివాసులు, అవుకు మండల అధ్యక్షులు కె.మల్లికార్జున పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు


మాట్లాడుతున్న జడ్పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి

ప్రజల సొమ్ము పరులపాలు

- ఎమ్మెల్యే ఇంట్లో పని.. మున్సిపాలిటీలో వేతనం.. : జడ్పిటిసి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మున్సిపాలిటీలో అవినీతి జరుగుతుందని, ప్రజల సొమ్ము పరులపాలవుతోందని జడ్పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం నంద్యాల పట్టణంలోని స్థానిక కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మాజీ ఎమ్మెల్యే శిల్పా మోహన్ రెడ్డి ఏమైనా అన్యాయం చేశామని నిరూపిస్తే నంద్యాలను వదిలి వెళ్తామన్నారు. మరి ఈ రోజు నీ ఇంట్లో పని చేసే వంట మనిషి దగ్గర నుండి గుమస్తాల వరకు మున్సిపాలిటీ నుంచి జీతాలు చెల్లిస్తున్నారు. నీ ఇంట్లో పని వాళ్లకు మున్సిపాలిటీ నుండి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం ఏమైనా జిఒ ఇచ్చిందా..? ప్రజలు మున్సిపాలిటికీ పన్నుల రూపంలో సొమ్ము చెల్లిస్తుంటే ఆ సొమ్మును ఈ రకంగా దుర్వినియోగం చెయ్యడం న్యాయమా..? నంద్యాలను మున్సిపాలిటీ నిధులతో అభివృద్ధి చేయండి.. డ్రైనేజీలు ఎక్కడిక్కడ పేరుకపోయి దోమలు పెరిగి చెంది ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టండి. నంద్యాలలో కొద్దిపాటి వర్షాలకే కాలువలు పొంగి పొర్లుతాయి. ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంటుంది. అభివృద్ధి గురించి మేం మాట్లాడితే మీకు సరిపోదు. మీరు ఇక్కడి వారు అయితే ఇక్కడి ప్రాంతం మీద ప్రేమ ఉంటుంది. స్థానికేతరులకు ఈ ప్రాంతం మీద ప్రేమ ఎందుకు ఉంటుంది. ప్రజల సొమ్ము పరులపాలవుతుంటే చూస్తూ ఊరుకోనే ప్రసక్తే లేదు. త్వరలోనే సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని విషయాలు సేకరిస్తాం. 8వ వార్డు కౌన్సిలర్ భర్తకు మునిసిపాల్టీలో జీతం తీసుకుంటున్నాడని మీడియాలో వార్తలు వస్తే ఇంత వరకు సమాధానం లేదు. నీ ఇంట్లో పని చేసే వారికి మున్సిపాలిటీలో వేతనం చెల్లించడం నిజం కాదని చెప్పగలవా..?' అని జడ్పిటిసి నంద్యాల ఎమ్మెల్యేశిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డిని ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేసి పార్టీ పరువు తీయొద్దని హితవు పలికారు.

ఎస్ఆర్‌బిసి ఉద్యోగి ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - అవుకు : ఎస్ఆర్‌బిసి అవుకు డివిజన్-3లో విధులు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య(62) శనివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. ఈశ్వరయ్య గతంలో దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కి అంతరంగిక కార్యదర్శిగా పని చేశారు. నియోజకవర్గంలో మంచి పేరు ఉన్న వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈశ్వరయ్యకు భార్య, కుమారుడు ఉన్నారు. ఈశ్వరయ్య మృతి పట్ల ఎస్ఆర్బిసి అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



రెడ్ క్రాస్ సొసైటీ సమావేశంలో మాట్లాడుతున్న శిక్షకురాలు

సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ పట్ల అవగాహన

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

సమాజంలో ప్రతి ఒక్కరూ సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కలిగి ఉండాలనే ధ్యేయంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృషి చేస్తుందని బి.యన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. శనివారం బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల కస్తూరిబా బాలికల పాఠశాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దస్తగిరి పర్ల విద్యార్థినిలు విద్యార్థులకు సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ వైద్యం గురించి అవగాహన కల్పించారు. సొసైటీ ట్రైనర్ కందుల హరిప్రియ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు వెళ్లేటప్పుడు ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అలాంటి సంఘటన గుర్తించి గాయపడిన వారిని పరిశీలించి వారు శ్వాస తీసుకుంటున్నారా లేదా అని గమనించి అంబులెన్స్‌కు ఫోన్ చేయించి సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ మొదలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ షరీఫ్, డాక్టర్ శ్రీనివాసులు, మారుతీ రావు తదితరులు పాల్గొన్నారు.

గోపిశెట్టి వెంకటేశ్వర రావు మృతి తీరని లోటు

- జేడీ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - ఆత్మకూర్

: ఆత్మకూరు పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థల అధినేత వెంకటేశ్వర రావు ఆకస్మిక మరణం పట్ల జై భారత్ నేషనల్ పార్టీ అధినేత జేడీ లక్ష్మీనారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆ కళాశాల పూర్వ విద్యార్థి శివరామ కృష్ణ ద్వారా ఇటీవల వెంకటేశ్వర రావు అనారోగ్యంతో కోలుకోలేక మృతి చెందిన ఘటనను తెలుసు కొని ఆత్మకూరులోని వారి స్వగృహం నందు కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు, అంతకు ముందు వెంకటేశ్వర రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటేశ్వర రావుతో శివరామకృష్ణ ద్వారా ఏర్పడిన సాన్నిహిత్యాన్ని గుర్తుకు చేసుకున్నారు. ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో ఉన్నత ప్రమాణాలతో విద్యాభివృద్ధికి కృషి చేసిన వెంకటేశ్వర రావు మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో అకాడమీక్ డైరెక్టర్‌గా ఉన్న సాయి ప్రణీత్ మరింత సంకల్పంతో సంస్థ అభివృద్ధికి, విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేసి తండ్రి ఆశయాలను నెరవేర్చాలన్నారు. డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ వసుంధర, పాఠశాల కరెస్పాండంట్స్ గంజి మోహన్ కుమార్, దాసు, పురుషోత్తం రెడ్డి, శౌరి మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జెడి లక్ష్మీనారాయణ



ఆత్మకూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

వాలంటీర్ల సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా ఉండి ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలు మరువలేనివని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శనివారం నాడు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాలంటీర్లు ఈ ఐదు సంవత్సరాలలో ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ప్రజలకు సేవలు అందించారన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలు వాలంటీర్ వ్యవస్థను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని వచ్చే ఎన్నికల్లో వాలంటీర్ సత్తా చాటి తిరిగి వైసిపిని అధికారంలోకి తేవాలన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలన్నారు. ఆ తరువాత ఎన్నికల్లో తనయుడు కార్తీక్ రెడ్డి పోటీ చేయడం జరుగుతుందని అని సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మోహన్ కుమార్, కమిషనర్ హరిప్రసాద్, వైయస్ఆర్సిపి శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, శిల్పా కార్తీక్, పలువురు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

వెలుగోడు : పట్టణంలోని షాదీఖానాలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వాలంటీర్లకు సెల్యూట్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలకు వాలంటీర్లు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంక్షేమ పథకాలే ప్రజలను సోమరిపోతులను చేస్తోందన్న ప్రతి పక్షం వారే నేడు సంక్షేమ పథకాలను అధికారం అందిస్తామని హామీలు ఇస్తామని ప్రస్తారు నమ్మెద్దు అని తెలిపారు. అనంతరం వాలంటీర్లకు వివిధ రకాల బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శిల్పా కార్తీక్ రెడ్డి, నాయకులుదేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ జయపాల్, రామ్మోహన్ రెడ్డి, ఎంపిటీసీలు, ఎంపీడీవో సయ్యద్ ఉమర్, వెలుగోడు పంచాయతీ సెక్రెటరీ హరిలీల వెలుగోడు మండల వాలంటీర్లు పాల్గొన్నారు.



సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తున్న మన్నే సుబ్బారెడ్డి

చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టాలి : టిడిపి

ప్రజాశక్తి-డోన్

రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి మీ అమూల్యమైన ఓటును నారా చంద్రబాబు నాయుడు వేసి పట్టం కట్టాలని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. శనివారం డోన్ పట్టణంలో శ్రీరామ థియేటర్ కొత్తపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీని వాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ పార్టీని గెలిపించాలని, నాయకులతో కలిసి ప్రజలకు తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్,డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ అలా మల్లిఖార్జున రెడ్డి,నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు,నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు,డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ,డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, నియోజకవర్గ రైతు కమిటీ నాయకులు నాగన్న, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **వాడాలలో భవిష్యత్తుకు గ్యారెంటీ.. పాములపాడు :** రాష్ట్ర ఎస్సి సెల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా, జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పాములపాడు మండలం వాడాల గ్రామంలో టిడిపి నాయకులు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మినీ మానిఫెస్టో గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, రవీంద్ర రెడ్డి,తిమ్మారెడ్డి,చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, స్వామిరెడ్డి, కోట బాలు,వంక బాబు,ఆనందరావు,భూషన్న,బోయ వీర కృష్ణ,సోపులు,సుగాలి శ్రీనివాసులు,మంగలి పుల్లయ్య, గోవిందు, నాగార్జున రెడ్డి,పూసల కృష్ణ,శ్రీను,శేఖర్ ,సత్యం రెడ్డి,బండ శేఖర్,నాగరాజు,కరీం బాష, పలుచాని మహేశ్వర రెడ్డి,జమీల్,ఎల్లేశ్వర్ రెడ్డి,, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు

- ప్రాజెక్టు పర్యవేక్షణ విభాగం జిల్లా సమన్వయకర్త భీమా శంకర్ రెడ్డి

- జల్ జీవన్ మిషన్ పనుల నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జల్ జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ విభాగం జిల్లా సమన్వయకర్త భీమా శంకర్ రెడ్డి తెలిపారు. నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో జల్ జీవన్ మిషన్ పనుల నిర్వహణలో కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ పద్ధతి పైన అవగాహన సదస్సును ఎంపీడీవో నరేష్ కృష్ణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ విభాగం జిల్లా సమన్వయ కర్త వి భీమశంకర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటుచేసి స్వచ్ఛమైన నీరు అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా జల్ జీవన్ మిషన్ పనుల నిర్వహణకు గ్రామస్థాయిలో గ్రామ జల సంఘాలను ఏర్పాటు చేసి, కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ పద్ధతి ద్వారా పనులను నిర్వహించి ప్రతి ఇంటికి తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ పద్ధతి ద్వారా పనులను అమలు చేయడంలో గ్రామీణ నీరు మరియు పరిశుద్ధ శాఖ విభాగం నోడల్ ఏజెన్సీగా ఉండి పనులను పర్యవేక్షణ చేసి పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ జల సంఘం ఏర్పాటు లో భాగంగా 9 మంది డ్వాక్రా మహిళలు సభ్యులుగాను స్థానిక ఇంజనీరింగ్ అసిస్టెంట్ మెంబర్ కన్వీనర్ గాను, పంచాయతీ సెక్రెటరీ ఎక్స్ అఫిషియో గాను ఉంది కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. జల జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణ విధానము, గ్రామ జల సంఘాల విధులు, బాధ్యతల గురించి వివరించారు. కార్యక్రమంలో ఈ.ఓ.ర్.డీ సంజన్న, మండల ఆర్డబ్ల్యూఎస్ఎస్ అసిస్టె ంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వేణు మాధురి, సెర్ప్ ఏపీఎం మధు సుదర్శన్ పాల్గొన్నారు. **పాములపాడు :** స్థానిక పాములపాడు మండల పరిషత్ కార్యాలయంలో జల్ జీవన్ మిషన్ పనుల నిర్వహణలో కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ పద్ధతిపైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ విభాగం జిల్లా సమన్వయ కర్త వి. భీమశంకర్ రెడ్డి మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పనుల ప్రాముఖ్యత, జల జీవన్ మిషన్ పనులలో గ్రామ జల సంఘాల పాత్ర, చేయవలసిన పనుల గురించి, గ్రామ జల సంఘాల బాంక్ ఖాతా, జల జీవన్ మిషన్ పనుల పర్యేక్షించణ విధానము, గ్రామ జల సంఘాల విధులు బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్డబ్ల్యూఎస్ఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అనిల్ చంద్ర, ఏపీఎం అనురాధ, పంచాయతీ సెక్రటరీలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జల్ జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ విభాగం జిల్లా సమన్వయకర్త భీమా శంకర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో జల్ జీవన్ మిషన్ పనుల నిర్వహణలో కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ పద్ధతి పైన అవగాహన సదస్సును ఎంపీడీఓ జవహర్ బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వర్ రెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



పాములపాడులో మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ విభాగం సమన్వయకర్త భీమశంకర్ రెడ్డి



స్వచ్ఛభారత్ కార్మికులతో మాట్లాడుతున్న ఏసురత్నం

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - గడివేముల

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి. యేసురత్నం, సిఐటియు గడివేముల మండల కార్యదర్శి చంటి డిమాండ్ చేశారు. శనివారం నాడు స్వచ్ఛభారత్ కార్మికులతో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో వారు మాట్లాడారు. కార్మికులకు నెలనెల వేతనాలు అందక కుటుంబాల పోషణ కష్టంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్, డిపిఓలు వెంటనే పెండింగ్ వేసిన ఇప్పించే విధంగా చూడాలని కోరారు. స్వచ్ఛభారత్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు లేకుండా చూడాలని, నాలుగు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 680 ప్రకారం పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్య అధికారులు

వైద్య సేవలు సకాలంలో అందించాలి

- నరసాపురం పిహెచ్‌సిలో జిల్లా వైద్య అధికారులు తనిఖీలు

ప్రజాశక్తి - రుద్రవరం

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు సకాలంలో అన్ని వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎఫ్‌డిపి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి, ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత తెలిపారు. శనివారం మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉండే రిజిస్టర్స్ పరిశీలించి సిబ్బంది హాజరు ఏ విధంగా ఉందని డాక్టర్ బాబును అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వైద్య సేవలు అందించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవలకు సంబంధించిన నివేదికలు రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. గ్రామాలలో మాతా శిశు సంరక్షణకు సంబంధించిన టీకాలను సకాలంలో అందించాల న్నారు. గ్రామాలలో ప్రభుత్వ సంబంధించిన ఆరోగ్యశ్రీ కార్డులు, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులను వీలైనంత త్వరగా పంపిణీ చేయాలన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ భూలక్ష్మి,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో శ్రీ సయ్యద్ షా అల్లా ప్రకాష్ ఉర్సు సందర్భంగా ఆంధ్రప్రదేశ్–తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ, పాల పండ్ల వృషభరాజముల బండలాగుడు పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. అంతకుముందు పోటీలను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ప్రారంభించారు. 22 కబడ్డీ జట్లు పాల్గొనగా మొదటి బహుమతి రూ.35000, రెండవ బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు, నాలుగో బహుమతి రూ.6000లను రంగాపురం గ్రామ పెద్దలు, దర్గా నిర్వాహకులు అందజేశారు. అలాగే పాల పండ్ల వషభరాజముల బండలాగుడు పోటీలో మొత్తం 8 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి కర్నూలు జిల్లా రుద్రవరానికి చెందిన ఎల్లా గౌడ్ వృషభరాజములు రూ.20,000, రెండవ బహుమతి పదివేల రూపాయలను ఓరకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన సుధాకర్ వృషభరాజములు, అలాగే మూడవ బహుమతి 5000 రూపాయలను కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం ఆలం కొండ గ్రామానికి చెందిన మునిరంగడు యాదవ్ వృషభరాజములు గెలుపొ ందాయి. గెలుపొందిన వృషభరాజముల యజమానులకు గ్రామ పెద్దలు దర్గా నిర్వహకులు బహుమతులను ప్రధానం చేశారు.



బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

నేడు విద్యార్థులకు స్విమ్మింగ్ పోటీలు : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

స్విమ్మింగ్ పూల్‌లో విద్యార్థులకు స్విమ్మింగ్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం మున్సిపల్ పార్క్ రామసుబ్బయ్య తోట స్విమ్మింగ్ పూల్‌లో స్కూల్ విద్యార్థులకు కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ పోటీలకు ఒక్కొక్క స్కూలు నుండి ముగ్గురు మాత్రమే పాల్గొనాలని పాల్గొనే విద్యార్థులు నూలు వస్త్రాలు మాత్రమే అనుమతించబడునని ఎటువంటి ఫీజు లేదని గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయబడునని తెలిపారు. పట్టణానికి సంబంధించినటువంటి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే స్కూల్ అబ్బాయిలు ఈ గేమ్స్ నందు పాల్గొనాలని కోరారు.



మాట్లాడుతున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

మహిళలను ఫార్మసీ టీచింగ్ రంగంలో ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - పాణ్యం

మహిళలను ఫార్మసీ టీచింగ్ రంగంలో ప్రోత్సహిం చాలని శాంతిరాం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ చెట్టి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ ఫార్మార్స్యూటికల్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం శాంతిరాం ఫార్మసీ కళాశాలలో ఏడవ జోన్ ఫార్మా వుమెన్ లీగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడవ జోన్ పరిధిలోని కర్నూలు నంద్యాల, అనంతపురం జిల్లాల ఫార్మసీ కళాశాలల మహిళా టీచర్స్ కు క్యారమ్స్, చెస్, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలను ఫార్మసీ రంగంలో ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో ఫార్మసీ వృత్తిలో సాధికారత సాధించడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. మహిళలను ప్రోత్సహించి గణనీయమైన అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. ఆర్థిక సహకార పరిశోధనల ద్వారా వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. జూన్ 7 లోని మహిళా టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు. పోటీలలో విజేతలకు ఏపీ టిఐ ఈసి సభ్యులు డాక్టర్ రవి ప్రకాష్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ త్రివేణి, మహేశ్వరి, మహిళా అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

నైపుణ్యంతో శిక్షణ పొంది విజయం సాధించాలి

ప్రజాశక్తి - నందికొట్కూరు

క్రీడాకారులు మంచి నైపుణ్యత క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉమ్మడి కర్నూలు జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి క్రీడాకారులకు సూచించారు. శనివారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉమ్మడి కర్నూల్ జిల్లా ఖోఖో క్రీడా పోటీల శిక్షణ శిబిరాన్ని పుల్యాల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిభ నైపుణ్యం క్రమశిక్షణ ఓటమిని గెలుపును సమానంగా స్వీకరించినప్పుడే తప్పకుండా విజయం వరిస్తుందని అన్నారు. ప్రతి క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తి తప్పనిసరిగా ఉండాలన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి మంచి భవిష్యత్తు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా కింద రిజర్వేషన్ ఉంటుందన్నారు. అందువల్లే క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా సామర్లకోటలో ఈనెల 24 నుంచి ప్రారం భమయ్యే 56వ రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడా పోటీలలో మనం కర్నూలు ఉమ్మడి జిల్లా జట్టు పాల్గొంటుం దన్నారు. ఈ పోటీలలో విజయం సాధించి ఉమ్మడి కర్నూలు జిల్లాకు కప్పుతో తిరిగి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఎంఈఓ లు సుభాన్, మురళీ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మోక్షేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు రషీద్ మియ్య, క్రీడా శ్రీ తోకల పీతాంబ రెడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



ఖోఖో శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఖోఖో చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి

హోదా సాధనకు సిపిఎంతో కలిసి ముందుకు

- జై భారత్ పార్టీ వ్యవస్థాపకులు వి.వి.లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

ప్రత్యేక హోదా సాధనలో సిపిఐ, సిపిఎం పార్టీలతో కలిసి ముందుకు పోతామని జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకులు మాజీ జెడి వి.వి.లక్ష్మీ నారాయణ అన్నారు. శనివారం సుండిపెంటలోని శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త సికిందర్ బాష నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని అప్పులు ఎవరు చెల్లిస్తారని తెలిపారు. అందరిని ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టో ఉందన్నారు. ఇతర పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పక్కన పెట్టి స్వప్రయోజనాల కొరకు ప్రాకులాడు తున్నారని, విభజన హామీలు ఇచ్చిన ప్రకారము కృష్ణా జలాలు, విద్యాసంస్థలు, పోలవరము ఏ ఒక్కటి తీసుకురాలేదని అన్నారు. రాష్ట్రములో ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడగబోతున్నారని జై భారత్ నేషనల్ పార్టీ వస్తే అవినీతి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో త్వరలో ఒక మేనిఫెస్టో తయారు చేస్తామని, 175 నియోజకవర్గాల్లో మేనిఫెస్టో సిద్ధంగా ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు,నిరుద్యోగ భృతి ప్రధాన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో డబ్బుతో రాజకీయ వ్యాపారాలు చేస్తు న్నారని, మాది జీరో బడ్జెట్తో ముందుకు పోతామని వివరించారు. అవినీతి ఎప్పుడైతే అంతమందిస్తామో అప్పుడే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. డ్రగ్స్ ఎక్కువగా చిన్నచిన్న గ్రామాలలో కూడా అందుబాటులో ఉందని డ్రగ్స్ లేని ఏపీగా, రౌడీయిజంలేని ఏపీగా తీర్చిదిద్దుదా మన్నారు. సున్నిపెంట కాలనీలో నీటి సమస్య, పారిశుధ్యము, వైద్యుల కొరత, పలు సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు పోతామన్నారు.



మాట్లాడుతున్న వి.వి.లక్ష్మీనారాయణ

డిమాండ్లు నెరవేర్చకపోతే పోరాటమే..

5వ పేజీ తరువాయి.. రాముడు, నాలుగవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గోవిందు, నారాయణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లు, కార్మికులు ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఎన్జీవో తాలూకా అధ్యక్షులు నాగార్జున రెడ్డి, పెన్షనర్స్ తాలూకా అధ్యక్షులు రాఘవరెడ్డి మరియు ఆర్టీసీ నాయకులు రాజశేఖర్, హెచ్ఆర్ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** బనగానపల్లె పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ఏపీ జెఏసి రాష్ట్ర కమిటీ తలపెట్టిన తాలూకా స్థాయి ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ రాజేశ్వరరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఎపి ఎన్‌జిఒ తాలూకా అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి. మాధవ స్వామి, పెన్షనర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు పక్కిరారెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు, ఏపీ ఎన్జీవో కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్, సెక్రటరీ దాదాభాష, యుటిఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు కే సత్య ప్రకాష్, ఏపీటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం. మధుసూదన్ రావు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద నుండి ఏపీ జెఎసి ఆత్మకూరు తాలూకా చైర్మన్ సి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి నందు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక విశ్రాంత ఉద్యోగులు ఆర్టీసీ ఉద్యోగులు ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈనెల 20న జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన చేసి ఈనెల 27న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టుటకు జేఏసీ తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎన్జీవో కార్యదర్శి ఎస్ సాజిద్ బాష, ఉపాధ్యాయ సంఘం, ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు శంకర్, తాలూకా నాయకులు ఉమర్, తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన అంచల అంచల పోరాటంలో భాగంగా సున్నిపెంటలోని ఉద్యోగులు, కార్మికులు అందరూ సర్కిల్ ఆఫీసు నుండి బైక్ ర్యాలీ చేస్తూ తాసిల్దార్ ఆఫీస్ ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాసరి మల్లికార్జున రావు,మధు, కే.నాగిరెడ్డి ఏఐటీయూసీ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాజేందర్, ఇంజనీరింగ్ అసోసియేషన్ చిట్టిబాబు మాట్లాడారు. 20న జిల్లా కేంద్రంలో జరుగు ధర్నాకు పెద్ద ఎత్తున పాల్గొన్నాలన్నారు. అనంతరం తాసిల్దార్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాలో సుమారుగా 100 మంది ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.



శ్రీశైలం ప్రాజెక్ట్ : వినతి పత్రం ఇస్తున్న ఉద్యోగులు



ధర్నా చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్

నవ నందికొట్కూరుగా తీర్చిదిద్దడమే లక్ష్యం : చైర్మన్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణాన్ని నవ నందికొట్కూరుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పట్టణంలోని 14, 16వ వార్డుల నందు ప్రత్యేక నిధుల ద్వారా సీసీ రోడ్లు నిర్మాణం పనులను కౌన్సిలర్ మనపాడు అశోక్‌తో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాప్ చైర్మన్‌పై రెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నందికొ ట్కూరును తీర్చిదిద్దడమే లక్ష్యం గా అడుగులు వేస్తున్నామని తెలిపారు. కో - ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి, గుర్రాల భాస్కర్ రెడ్డి, రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - వెలుగోడు

మండలంలోని గుంతకందాల గ్రామంలో అర్థ రాత్రి సమయంలో అకస్మాత్తుగా మృతి చెందిన చాబోలు ఆనంద్ (59) కుటుంబానికి వైసిపి నాయకులు శనివారం ఆర్థికసాయం అందజేశారు. వైసిపి నాయకులు టైలర్ రమేష్ మాట్లాడుతూ చాబోలు ఆనంద్ వారిది నిరు పేద కుటుంబం అని, కూలి పనులు చేసు కుంటూ జీవనం కొనసాగించేవారని, వీరి ఆర్థిక పరిస్థితిని గుర్తించి గ్రామ వాలంటీర్ ప్రశాంతి రూ. 3 వేలు, రేషన్ బియ్యం డోర్ డెలివరీ గూడెం రాజు రూ.4 వేలు భూస్థాపన ఖర్చుల కు వారి కుటుంబానికి అందజేశారని అన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న నేతలు